HYDERABAD AIRPORT METRO LTD.

(HAML, a State-owned Public Enterprise of Govt. of Telangana)

పత్రికా ప్రకటన

13.06.2025

# పాతనగరంలో మెట్రో రైల్ ప్రాజెక్టు విస్తరణ పనులపై మెట్రో ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి వివరణ

పాతనగరంలో మెట్రో రైల్ పనులపై హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చిందంటూ కొన్ని వార్తా పత్రికలు, న్యూస్ ఛానళ్ళలో వచ్చిన వార్తలు అవాస్తవంగాను, తప్పుదారి పట్టించేవిగాను ఉన్నాయని హెచ్ఏఎంఎల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మెట్రో పనులపై హైకోర్టు ఎటువంటి స్టే ఆర్డర్ ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ (APWF) దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంకు ప్రతిస్పందనగా హెచ్ఏఎంఎల్ హైకోర్టుకు గతంలో దాఖలు చేసిన కౌంటర్ లో, పాతనగరంలో ఏ వారసత్వ నిర్మాణాన్ని తాకడం లేదా కూల్చివేయడం జరగదని విన్నవించినట్టు ఆయన వెల్లడించారు. చార్మినార్, ఫలక్ నుమా చారిత్రాత్మక నిర్మాణాలు మెట్రో రైల్ అలైన్మెంట్ కి దూరంగా ఉన్నాయని అఫిడవిట్ లో పేర్కొన్నట్టు ఆయన చెప్పారు. ఎటువంటి పురాతన కట్టడాలను, ప్రాంగణాలను తాకడం లేదా కూల్చివేయడం జరిగే ప్రసక్తే లేదని హెచ్ఏఎంఎల్ తరపున అదనపు అడ్వకేట్ జనరల్ శ్రీ ఇమ్రాన్ ఖాన్ న్యాయస్థానానికి హామీ ఇచ్చారని ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

ఆ తరువాత పిటిషనర్ మరియు హెచ్ఏఎంఎల్ అదనపు అఫిడవిట్లు మరియు కౌంటర్ అఫిడవిట్లను దాఖలు చేశారన్నారు. కొన్ని రోజుల క్రితం పిటిషనర్ దాఖలు చేసిన తాజా అదనపు అఫిడవిట్లకు అదనపు అడ్వకేట్ జనరల్ హెచ్ఏఎంఎల్ తరపున తన ప్రతిస్పందనను దాఖలు చేయడానికి కొంత సమయం కోరారని ఆయన చెప్పారు. హైకోర్టు సమగ్రమైన కౌంటర్ దాఖలు చేయడానికి 3 వారాల సమయం ఇచ్చిందని తెలిపారు. మధ్యంతర ఉపశమనం ఏదైనా ఇదివరకు ఇచ్చి ఉంటే, తదుపరి విచారణ తేదీ వరకు అది అమలులో ఉంటుందని మాత్రమే హైకోర్టు తన ఉత్తర్వులలో పేర్కొందని ఆయన వివరించారు.

హైకోర్టు ఆదేశాలను వక్రీకరిస్తూ కొందరు తప్పుడు సమాచారం అందిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభావిత ఆస్తుల యజమానులకు ఇచ్చే కన్సెంట్ అవార్డుల ఆధారంగా సముచితమైన పరిహారం చెల్లించిన తర్వాతే ప్రైవేట్ భవనాల కూల్చివేత పనులు జరుగుతున్నాయని ఆయన వివరించారు. పాత నగరంలో ఆస్తుల కూల్చివేతలో ఉన్న సవాళ్లను వివరిస్తూ, ఒకదానికొకటి అనుకోని ఉన్న భవనాలు, సంక్లిష్టంగా ముడిపడిన విద్యుత్, టెలికాం మరియు ఇతర కేబుల్ వైర్లు ఉండటంతో, హెచ్ఏఎంఎల్

HYDERABAD AIRPORT METRO LTD.
(HAML, a State-owned Public Enterprise of Govt. of Telangana)

ఇంజినీర్లు మరియు అధికారులు రాత్రిపూట ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా వారసత్వ కట్టడాలను మినహాయించి మిగిలిన ప్రభావిత ఆస్తులను జాగ్రత్తగా కూల్చివేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి వారు రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. కన్సెంట్ అవార్డులకు అంగీకరించేలా ప్రభావిత ఆస్తుల యజమానులను ఒప్పించడంలో హెచ్‌ఏఎంఎల్ అధికారులు, ముఖ్యంగా మహిళా అధికారులు చేస్తున్న కృషిని ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి అభినందించారు.

పాతనగర వాసులు ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలన్న ఆకాంక్షతో ఉత్సాహంగా తమ సహకారాన్ని అందించడం పట్ల మెట్రో ఎండీ కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు నిర్లక్ష్యానికి గురైన పాతనగరంలో, మెట్రో రైల్ ప్రాజెక్టు పనుల ప్రగతిపై వారంతా సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు. ఇప్పటివరకు దాదాపు 311 ఆస్తులను స్వాధీనం చేసుకున్నామని, సహాయ పునరావాస నష్టపరిహారం కింద వాటి యజమానులకు ఇప్పటి వరకు రు. 283 కోట్లు పంపిణీ చేశామని ఆయన తెలిపారు.

<<>>

**Media Release**
**13.6.2025**

# Metro MD Sri NVS Reddy explains on the expansion work of the Metro Rail project in Old City

The contents and titles of the news item published in some newspapers and broadcast in a few channels today that the "High Court issued stay orders on old city Metro Rail works" are factually incorrect and misleading, stated HAML MD Mr.NVS Reddy. He said that no such stay order was given by the Hon'ble High Court.

He elaborated that in a counter filed earlier in response to a PIL by Act Public Welfare Foundation (APWF), HAML has submitted to the High Court that no heritage structure is being touched / demolished in the old city and that the Metro Rail alignment is far away from Charminar and Falaknuma precincts. On behalf of HAML, the Additional Advocate General Mr.Imran Khan gave an assurance to the High Court that no heritage structure would be touched or demolished.

Thereafter the petitioner and HAML filed additional affidavits and counter affidavits. In response to the latest additional affidavits filed by the petitioner a few days ago, the Additional AG sought time for HAML to file it's response and the High Court granted 3 weeks time to file a consolidated counter. In it's order, the High Court has only stated that interim relief granted, if any, shall remain in operation till the next date of hearing.

The MD expressed that the High Court orders are being misinterpreted as a part of a misinformation campaign. He also explained that demolition of affected structures is going on at a good pace with attractive compensation package to the owners of the affected properties mostly as consent awards.

Elaborating the challenges involved in carrying out demolition of properties in old city, he cited very close proximity of buildings almost touching each other and the presence of intertwined electrical, telecom and other cables as the main constraints. HAML officials are working day and night to carefully demolish the

properties which are not heritage structures mostly during nights without any disruption to the traffic. The MD is appreciative of the hard work put in by HAML officials, especially women officials, who are patiently convincing the affected property owners for consent awards and supervising the road expansion works during night time. He reiterated that appropriate engineering solutions are being adopted to protect the heritage structures and that as assured to the High Court, no heritage structure will be touched or demolished.

Mr.NVS Reddy also appreciated the enthusiastic participation of the old city residents who are happy about the progress of demolitions, debris clearance and the prospect of early commencement of the long awaited Metro Rail works in old city. So far about 311 properties have been acquired and an amount of Rs.283 Cr disbursed towards compensation, he added.

-0-


149






Metro Rail officials inspecting demolitions in the old city




Demolition of affected properties continues day and night in the old city



A Metro Rail electrician carefully removing electrical connections for dismantling work.



A Metro Rail electrician carefully removing electrical connections for dismantling work.